మాజీ కానిస్టేబుల్‌పై దొంగల డాన్ హత్యాయత్నం!

- 2010 నుంచి దొంగల గ్యాంగ్‌లతో దోస్తీ
- అంతర్రాష్ట్ర స్థాయిలో సెల్‌ఫోన్ దొంగల గ్యాంగ్ నిర్వహణ
- ట్రై కమిషనరేట్ల పరిధిలో దొంగల నియామకం
- ప్రత్యర్థి ముఠాల సమాచారం పోలీసులకు అందజేత
- దొంగల ముఠాల మధ్య విభేదాలు
- కారుతో ఢీకొట్టి హత్యాయత్నం.. పరారైన గ్యాంగ్ లీడర్స్
- తమ దృష్టికి రాలేదంటున్న పోలీసులు

సిటీబ్యూరో, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): దొంగల ముఠాలను నిర్వహిస్తున్న ఓ మాజీ కానిస్టేబుల్‌ను ప్రత్యర్థి ముఠాలు మాట్లాడుకుందామని పిలిచి.. కారుతో ఢీకొట్టి హత్య చేసేందుకు భారీ కుట్ర పన్నారు. గతంలో టాస్క్‌ఫోర్స్‌లో పని చేసిన 2010 బ్యాచ్‌కు చెందిన మేకల ఈశ్వర్ దొంగల వ్యవహారం 2022లో నల్గొండ జిల్లా పోలీసుల విచారణలో బయటపడడంతో అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. ఆ తరువాత తన నేర సామ్రాజ్యాన్ని మరింతగా విస్తరిస్తూ అంతర్రాష్ట్ర దొంగల ముఠాలతోనూ సత్సంబంధాలు పెట్టుకున్నాడు. పిక్ పాకెటింగ్, సెల్‌ఫోన్ స్నాచింగ్స్‌లు చేయిస్తూ వ్యవస్థీకృత నేర వ్యవస్థకు ఒక నాయకుడిగా ఎదిగాడు. తన గ్యాంగు లాంటి మరో నాలుగు గ్యాంగ్‌లకు కొరకరాని కొయ్యగా మారాడు. తాజాగా, ఈ మాజీ కానిస్టేబుల్‌పై మిగతా గ్యాంగ్ నాయకులు హత్యకు కుట్ర చేసినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి... 2010లో పోలీసు శాఖలోకి వచ్చిన ఈశ్వర్ ఎస్సార్‌నగర్, చిక్కడపల్లి, బేగంపేటతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తూ ఎక్కువగా క్రైమ్ విభాగంలోనే విధులు నిర్వహించాడు. డిపార్టుమెంట్‌లోకి ఎంట్రీ కాగానే నేరస్థులతో స్నేహం చేయడం మొదలు పెట్టాడు. చోరీకి గురైన సెల్‌ఫోన్లు ఎక్కడుంటాయి.? ఎవరు దొంగతనం చేస్తున్నారనే సమాచారం తెలుసుకొని ఆయా సెల్‌ఫోన్ల ఐఎంఈఐ నంబర్లు సేకరించాడు. ఒకపక్క దొంగలతో దోస్తీ చేస్తూనే.. మరోపక్క తాను సేకరించిన ఐఎంఈఐ నంబర్‌తో ఆ దొంగ సెల్‌ఫోన్ కొన్నవారిని గుర్తించేవాడు. ఆ తరువాత వాళ్ల వద్దకు వెళ్లి దొంగ ఫోన్ కొన్నారంటూ బెదిరించి డబ్బులు వసూలు చేశాడు. ఆ ఫోన్‌ను రికవరీ చేసినట్లు నటిస్తూ తిరిగి ఇతరులకు విక్రయిస్తూ డబ్బు సంపాదించడం మొదలుపెట్టాడు.

జీతాలిస్తూ దొంగల నియామకం..

దొంగలతో ఉన్న పరిచయాలతో తానే దొంగల ముఠాలను ఏర్పాటు చేసేందుకు రంగంలోకి దిగాడు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో ఉన్న స్నాచర్లు, ఇతర దొంగలతో తనకున్న పరిచయాలతో దొంగ వ్యాపార నెట్‌వర్క్‌ను బలంగా చేశాడు. ఆయా ప్రాంతాల నుంచి దొంగలను ఇక్కడికి రప్పిస్తూ వారికి తగిన ఏర్పాట్లు చేశాడు. ఒక రాష్ట్రానికి చెందిన వారిని మరో రాష్ట్రానికి పంపిస్తూ.. రోజువారీగా టార్గెట్లు అప్పగించాడు. మార్కెట్లో తనకున్న పరిచయాలతో ఈజీగా దొంగిలించిన ఫోన్లను విక్రయించాడు. ఇలా తన నెట్‌వర్క్‌ను మరింతగా పెంచుతూ.. పిల్లలను సైతం దొంగతనంలోకి దింపడం మొదలు పెట్టాడు. ఇందుకు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ వెళ్లడం.. పేద కుటుంబాలను ఎంచుకొని.. వారి తల్లిదండ్రులకు కొంత అడ్వాన్స్‌గా డబ్బు ఇచ్చి ఉద్యోగం చేయిస్తానంటూ హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు. ఇందులో మహిళలు కూడా ఉన్నాడు. వారికి ఆశ్రయం కల్పిస్తూ.. రోజుకు రూ. 300 వరకు ఖర్చులకు ఇస్తూ దేవాలయాలు, రద్దీ బస్సులు, కూరగాయాల మార్కెట్లు.. ఇలా అవకాశం ఉన్న ప్రాంతాలకు వారిని పంపిస్తూ సెల్‌ఫోన్, పిక్‌పాకెటింగ్ చేయిస్తూ.. ఈ మాఫియాకు కేంద్ర బిందువుగా మారాడు. 2022లో నల్గొండ పోలీసులకు అతడి గ్యాంగ్ చిక్కింది. వారిని విచారించగా ఆ ముఠా నాయకుడు ఈశ్వర్ అని తేలడంతో.. పోలీసులు అతడిని అరెస్ట్ చేసి, ఉద్యోగంలో నుంచి తొలగించారు.

ప్రత్యర్థులతో విభేదాలు..

దొంగల ముఠాలను నిర్వహిస్తున్న ఈశ్వర్ లాంటి గ్యాంగ్ లీడర్లు ఇంకా నలుగురైదుగురు ఉన్నారు. ఈశ్వర్ తన దొంగ వ్యాపారాన్ని పెంచుకునేందుకు తన ప్రత్యర్థులకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు ఇవ్వడం మొదలు పెట్టాడు. దీంతో ప్రత్యర్థుల గ్యాంగ్‌లు పోలీసులకు పట్టుబడుతున్నాయి. ఈశ్వర్‌ను ఉద్యోగం నుంచి తొలగించిన తరువాత హైదరాబాద్, బెంగళూరులో ఉంటూ తన నేర సామ్రాజ్యాన్ని సాగిస్తున్నాడు. ప్రత్యర్థి గ్యాంగులు ఈశ్వర్‌ను అడ్డు తొలగించుకోవాలని ప్లాన్ చేశారు. ఇందులో భాగంగానే గురువారం రోజున మాట్లాడుకుందామంటూ మందమల్లమ్మ చౌరస్తా సమీపంలోని ఒక బార్‌లో సిట్టింగ్ ఏర్పాటు చేశారు. ఈశ్వర్ ఒంటరిగా వెళ్లాడు. ప్రత్యర్థులు ఐదారుగురు వచ్చారు. కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఈ మాటలతోనే వారి మధ్య వాగ్వాదం పెరిగింది. దీంతో ఆ బార్ నుంచి అందరు బయటకు వచ్చి రోడ్డుపై మాట్లాడుకుంటూనే.. ఒక పథకం ప్రకారం అతడిని కారుతో ఢీకొట్టి హత్యాయత్నం చేసినట్లు సమాచారం. తీవ్ర గాయాలకు గురైన ఈశ్వర్ దవాఖానలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. అసలు ఈ విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారు. తమ మధ్య ఆర్థికపరమైన విభేదాలు ఉండటంతో ఈశ్వర్‌పై దాడి చేశామంటూ కొందరు మీర్‌పేట పోలీసుల ఎదుట లొంగిపోయారని సమాచారం. అయితే, మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుతో 'నమస్తే తెలంగాణ' మాట్లాడగా.. అలాంటి ఘటనలు ఏమీ జరుగలేదని, ఇది తమ దృష్టికి రాలేదని తెలిపారు.

ప్రేమించానంటూ.. నమ్మించి రహస్య వివాహం

- డిపెండెంట్ వీసాతో యువతి వెంట విదేశాలకు
- ఫొటోలు బయట పెడతానంటూ బ్లాక్‌మెయిల్
- రూ.1.25 కోట్ల మేర వసూలు

బంజారాహిల్స్,నవంబర్ 1: ప్రేమిస్తున్నానని యువతిని నమ్మించాడు. రహస్యంగా పెళ్లి చేసుకొని ఆమె వెంట విదేశాలకు వెళ్లాడు. అక్కడ వేధింపులకు పాల్పడి రూ.1.25 కోట్లు తీసుకుని బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఓ వ్యక్తిపై ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎమ్మెల్యే కాలనీలో నివాసముంటున్న కాసోజు వైష్ణవి (24)కి 2020లో ఫేస్‌బుక్ ద్వారా కీసర పరిధిలోని నాగారం ఎస్‌సీ కాలనీకి చెందిన కొండపాక ఉమాపతి (30) పరిచయమయ్యాడు. వారి పరిచయం ప్రేమగా మారింది. అప్పుడప్పుడూ తనకున్న ఆర్థిక సమస్యలను చూపిస్తూ.. పలుమార్లు వైష్ణవి వద్ద నుంచి డబ్బులు తీసుకున్న ఉమాపతి తిరిగి ఇస్తానంటూ కాలయాపన చేశాడు. కొన్నాళ్ల తర్వాత డబ్బుల కోసం ఆమెను బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించాడు. తనకు డబ్బులు ఇవ్వకపోతే ఇద్దరం సన్నిహితంగా ఉన్న సమయంలో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని, కుటుంబ పరువును మంటగలుపుతానంటూ బెదిరించడం మొదలుపెట్టాడు. దీంతో అతడి బారినుంచి తప్పించుకునేందుకు, ఉన్నత విద్య కోసం బ్రిటన్ వెళ్లేందుకు వైష్ణవి ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ విషయం తెలుసుకున్న ఉమాపతి పెళ్లి చేసుకుందామంటూ ఒత్తిడి చేయడంతో పాటు అంగీకరించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించాడు. దీంతో 2022, ఏప్రిల్ 20న స్నేహితుల సమక్షంలో ఆర్య సమాజ్‌లో వారిద్దరూ పెళ్లి చేసుకున్నారు. పెళ్లి విషయం ఇంట్లో చెప్పకుండా దాచారు. వైష్ణవికి బ్రిటన్ వీసా వచ్చిన తర్వాత తాను కూడా డిపెండెంట్ వీసాపై బ్రిటన్ వస్తానని చెప్పి.. ఇందుకు నాగారం సబ్ రిజిస్టర్ కార్యాయంలో పెళ్లి ఫొటోలు పెట్టి రిజిస్టర్ చేశారు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి బ్రిటన్ వెళ్లగా.. అక్కడ విలాసవంతమైన జీవితం గడపుతూ వైష్ణవి వద్ద నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేశాడు. శారీరకంగా, మానసికంగా వేధించడంతో పాటు సుమారు రూ.1.25 కోట్లు ఆమె వద్ద నుంచి తీసుకున్నాడు. అతడి వేధింపులు ఎక్కువ కావడంతో.. ఈ ఏడాది ఆగస్టులో వైష్ణవి ఇండియాకు తిరిగి వచ్చింది. జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో.. ఉమాపతితో మాట్లాడేందుకు ప్రయత్నించగా అతడు నోటికి వచ్చినట్లు మాట్లాడడంతో పాటు తన జోలికొస్తే అట్రాసిటీ కేసు పెట్టి కుటుంబ సభ్యులందరినీ జైలుకు పంపిస్తానంటూ బెదిరించాడు. దీంతో బాధితురాలు గురువారం రాత్రి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మోమోస్ ఘటనలో ఆరుగురికి రిమాండ్

బంజారాహిల్స్, నవంబర్ 1: మోమోస్ తిని మహిళ మృతి చెందిన ఘటనలో ఆరుగుర్ని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. బంజారాహిల్స్ రోడ్ నం. 10లోని సింగాడకుంటకు చెందిన రేష్మా బేగం(31) గత నెల 25న స్థానికంగా ఏర్పాటు చేసిన ఓ స్టాల్‌లో మోమోస్ తిని తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. మరికొందరు ఆస్పత్రి పాలయ్యారు. కాగా, ఈ ఘటనకు కారణమైన నిందితులు అర్మాన్(23), సాజిద్ హుస్సేన్(20), ఎండీ రయీస్(23), ఎండీ. ఫరూఖ్(29), ఎండీ.హనీఫ్(21), ఎండీ.రజిక్(19)ను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

రైల్లోంచి జారి పడి.. వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, నవంబర్ 1: ప్రమాదవశాత్తు రైల్లోంచి జారి కింద పడిన గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ యార్డు సెకండ్ నంబర్ ప్లాట్‌ఫారం వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు రైల్లోంచి జారి కింద పడ్డాడు. రెండు కాళ్లు విరిగిపోయి, తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. మృతుడి వయస్సు సుమారు 35 సంవత్సరాలు ఉంటాయని, ఒంటిపై ఎరుపు రంగు టీ షర్టు ధరించి ఉన్నట్టు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సులో హ్యాండ్ బ్యాగ్ చోరీ

బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు

వెంగళరావునగర్, నవంబర్ 1: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళా ప్రయాణికురాలి హ్యాండ్ బ్యాగ్ చోరీకి గురైంది. బంగారు ఆభరణాలు, క్రెడిట్, డెబిట్ కార్డులతో పాటు సెల్‌ఫోన్ ఉన్న తన బ్యాగు చోరీకి గురైనట్లు బాధితురాలు మధురానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్ నివాసి ఎల్.శ్రీవిద్య జె.ఎన్.టీ.యు.లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నది. గత నెల 28వ తేదీన మైత్రీవనం నుంచి జె.ఎన్.టీ.యు.కు ఆర్టీసీ సిటీ బస్సులో ప్రయాణించింది. తన బ్యాగులో నుంచి ఆధార్ కార్డును తీసి కండక్టర్‌కు చూపించి సీట్లో కూర్చుంది. వెంగళరావునగర్ బస్టాప్ వద్దకు వచ్చేసరికి ఆమె హ్యాండ్ బ్యాగ్ కనిపించలేదు. చోరీకి గురైన బ్యాగులో 25 గ్రాముల బంగారు చైన్, 2 గ్రాముల ఉంగరం, క్రెడిట, డెబిట్ కార్డులు, సెల్‌ఫోన్ ఉన్నట్టు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. చైన్నైలో వీసా ఇంటర్వ్యూ కారణంగా ఫిర్యాదు చేయడంలో జాప్యమైందని తెలిపారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

క్రషర్ గుంతలో పడి వ్యక్తి మృతి

కీసర, నవంబర్ 1: క్రషర్ గుంతలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. కీసర పోలీసుల కథనం ప్రకారం.. భోగారం– వన్నిగూడ సమీపంలోని శ్రీనివాస్ మెటల్ ఇండస్ట్రీస్‌లో మారుతీరావు పనిచేస్తున్నాడు. మారుతీరావు శుక్రవారం క్రషర్ గుంతలో పడిపోయాడు. అక్కడున్న వారు గమనించి కీసర పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గాలించినా మృతదేహం లభించలేదు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టెర్మైట్: 10 సం||ల గ్యారంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8686101598. NT-335089

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-332542

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-332645

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335088

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6/11 కాశీ, 16/11 కామాఖ్య, 25/11 రామేశ్వరం బస్సు, 11/12 కర్ణాటక, 21/2 కాశీ యాత్ర @ 9908844377. NT-336740

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

★నాగార్జున సాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం. రూ. 8,990/-, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729. NT-339360

PLOT FOR SALE

యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199

PLOT FOR SALE

★శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే||క||, అల్ డె||, స్పాట్ రిజి||, బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546. NT-336726

★కంపెనీ వార్షికోత్సవం ఆఫర్: ఆలేరుకు అతి సమీపంలో వరంగల్ హైవే కేవలం గుంట: 2,49,999/– మాత్రమే. Ph: 7207166289. NT-SG

FLAT FOR SALE

★Kukatpally Prgt Ngr Hi-Rise 36 Floors 2BHK Flats 53L, 3 BHK 69L. ECIL Kapra indp house Gated G+2 120 Sq.yds. RS. 1.75 Cr. Rents 40K. Chegunta Plots Rs. 24L, Narketpally Plot 100 yds. 6L, Janagam Yerragollaphad 605 yds. Farm Land Rs. 4L. Narayankhed Kangti 605 yds. 6L. Cont: 9059163247. NT-332541

HOUSE FOR SALE

★రూ. 27 లక్షలకే 102 గ||, 510 Sft.తో ఇండిపెండెంట్ గెస్ట్‌హౌస్ @ యాదగిరిగుట్ట YTDA & RERA అప్రూవ్డ్, గేటెడ్, స్విమ్మింగ్‌పూల్, బ్యాంక్ లోన్ సౌకర్యం. Ph: 7730884948. NT-1428

WANTED

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511. NT-339356

★ప్రైవేట్ ఆఫీసులలో, షాపింగ్ మాల్స్‌లలో, వివిధ సంస్థలు మరియు కంపెనీలలో పని చేయుటకు కనీసం టెన్త్/ఇంటర్/ఏదైనా డిగ్రీ (పాస్/ఫెయిల్) అయిన ఆసక్తిగల అభ్యర్థులు (M/F) కావలెను. Cell: 9100479493. NT-335099

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 10K to 15K మరియు టీం లీడర్స్ శాలరీ 50 వేల వరకు. ఇన్సెంటివ్+ అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-339359

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-0190

★స్త్రీ/ పు||లు సెక్యూరిటీ గార్డ్స్ ASO, Qly: 10th- డిగ్రీ, 8 గం||లు, జీతం: 18 to 30 వేలు, Ex సర్వీస్‌మెన్ 8గం||లు, జీతం: DGR పేమెంట్, హౌస్ కీపింగ్ 12 వేలు–15 వేలు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-336739

WANTED

★తార్నాక వాటర్ ప్లాంట్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. Contact: 9849386852. NT-335858

CHANGE OF NAME

★I, KAYA MURALI, S/o. Neela Reddy (Old Name), R/o. H.No. 8-2-310/A/18, Road No. 10, Ibrahim Nagar, Banjara Hills, Hyderabad-500 034, Telangana, India. Changed My New Name as KAYA MURALI REDDY. NT-339374

★I, SUNEETHA ACHANTI, W/o. Sreenivasa Rao, Age: 51 yrs., R/o. H.No. 8-148/11, Sree Nivas, Vishnu Priya Nagar, Pragathi Nagar, Hyd., TS-500 090. Before My Marriage My Name was SUNEETHA NALLAMOTHU and it was Changed to SUNEETHA ACHANTI after Marriage for all Records purposes. NT-334535

★I, VAISHNAVI KABRA, D/o. Vimal Kumar Kabra, R/o. 15-7-325, Begum Bazar, Hyd. Change My Name & Address As "VAISHNAVI HEDA, W/o. Abhishek Heda, R/o. 16-2-146/H/3, Dayanand Nagar, Malakpet, Hyd., TG-500 036. NT-332546

★I, DAYANAND, S/o. Suryakant, R/o. 4-6-90/9/2/192P, Tejaswi Nagar Colony, Attapur, R.R. Dist., TG-48. Changed My Name as DAYANAND MORGE. NT-339303

★I, KOLLA SUDHA, W/o. Kolla Satyanarayana, Previously Called MOGUTALA SUDHAMANI, House-wife and resident of H.No. 9-9-33/2, 1st Floor, Reddy Colony, Champapet, Saidabad, Hyderabad-500 059, Telangana. Changed My Name from MOGUTALA SUDHAMANI to KOLLA SUDHA. NT-339302

★I, G.PARVATHI, D/o. D.Bikshapathi, R/o. Plot No. 368, H.No. 2-23-244, HMT Sathavahana Nagar, Kukatpally. Henceforth, read My Name as GUNDU ARUN JYOTHI, W/o. Gundu Amarnath. Correction of wrong Entry occurred in Date of Birth Certificate of My Son GUNDU SAI NATH due to parental mistake, Marriage. NT-339302

LOST

★I, NIRMALA DEVI, W/o. Sandeep Kumar, R/o. H.No. 13-27/A, Sri Vidya Township, Bandangpet, Balapur (M), R.R. Dist., T.S. Lost My Original Passport No: X5058850, Date of Issue: 07/03/2023 as been missing from My Residence. If anybody found, please Contact: 6304213903. NT-334535

★I, RAKESH AMARNENI, S/o. A.Pullaiah, R/o. Flat No. 1, P.No. 445, Vivekananda Abode, Kakateeya Hills, Guttala Begumpet, Madhapur, Serilingampally, K.V.Rangareddy-081, Telangana. Lost My Passport No: F5927879, while taking Xerox at Madhapur on 15-10-2024. If found, pls. Contact: 9980748544. NT-331796

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను.. పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి



సుల్తాన్‌బజార్,నవంబర్ 1: నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ నాల్గవ తరగతి కేంద్ర సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాల్గవ తరగతి ఉద్యోగులకు హైదరాబాద్‌లో సంఘ భవనం కోసం వెయ్యి గజాల స్థలాన్ని ఇవ్వడంతో పాటు ఏపీలో పని చేస్తున్న తెలంగాణకు చెందిన 100 మంది నాల్గవ తరగతి ఉద్యోగులను స్వరాష్ట్రానికి తీసుకురావాలంటూ సీఎంను కోరినట్టు చెప్పారు. ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి.. నాల్గవ తరగతి ఉద్యోగుల భవనం నిమిత్తం స్థల కేటాయింపు, ఆంధ్రలో పనిచేస్తున్న తెలంగాణకు చెందిన ఉద్యోగులను వెనక్కి తీసుకువచ్చేందుకు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇవ్వడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నారాయణగూలో నేడు సదర్ ఉత్సవ్ మేళా

నేడు రాత్రి 7 గంటల నుంచి రేపు తెల్లవారు జాము వరకు ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): నారాయణగూడ, వైఎంసీఏ వద్ద శనివారం రాత్రి నిర్వహించే సదర్ ఉత్సవ్ మేళా సందర్భంగా రాత్రి 7 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 3 గంటల వరకు వైఎంసీఏ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వైఎంసీఏ వైపు వచ్చే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన పుల్లెల గోపీచంద్

దీపావళి పండుగ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును శుక్రవారం బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, వికారాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

– నేరేడ్‌మెట్, నవంబర్ 1

డ్రగ్స్ తీసుకొచ్చి.. నగరంలో అమ్ముతూ..

చందానగర్‌లో వ్యక్తి అరెస్టు

150 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం



కృష్ణారాం

కొండాపూర్, నవంబర్ 1: మధ్యప్రదేశ్ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి నగరంలో అక్రమంగా అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 150 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. చందానగర్ ఎస్ఐ ఎస్.రఘు కథనం ప్రకారం.. చందానగర్ పరిధిలోని గుల్‌మోహర్ పార్కు కాలనీ ఇంటి నంబర్ 56లో ఓ వ్యక్తి వద్ద ఎండీఎంఏ డ్రగ్స్ ఉన్నదని పోలీసులకు సమాచారం రావడంతో క్లూస్ టీంతో కలిసి వెళ్లి కృష్ణారాం (28)ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 150 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన కృష్ణారాం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో డ్రగ్స్‌ను కొనుగోలు చేసి రాజస్థాన్, హైదరాబాద్, విజయవాడలో విక్రయిస్తున్నాడు. ఇదే క్రమంలో గుల్‌మోహర్ పార్కుకు వచ్చిన కృష్ణారాం తన వద్ద ఉన్న 350 గ్రాముల ఎండీఎంఏను ఉమీద్ సింగ్, సంజయ్ సింగ్‌కు విక్రయించగా.. మిగిలిన దాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కృష్ణారాంను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

జలమండలిలో 9 మంది ఉద్యోగ విరమణ



సిటీబ్యూరో: జలమండలిలో 9మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వివిధ స్థాయిల్లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులను శుక్రవారం ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. రిటైర్డ్ అయిన వారిలో డైరెక్టర్ ఆపరేషన్స్–1 విజయరావుతో పాటు ఇతర ఉద్యోగులు ఉన్నారు. పదవీ విరమణ తర్వాత కుటుంబసభ్యులతో సమయం గడపాలని, జీవితమంతా సంతోషంగా ఉండాలని ఉద్యోగులు ఆకాంక్షించారు. పదవీ విరమణ ద్వారా వచ్చే ప్రయోజనాలను చెక్కు రూపంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు అందజేశారు. ఆ తర్వాత విజయరావుకు జలమండలి ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, పి అండ్ ఏ సీజీఎం మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, ఉద్యోగులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

అస్సెట్ రికవరీ శాఖ #249/3RT, 1వ అంతస్తు, S.R.నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ–వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్,2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

1. **రుణగ్రహీత పేరు మరియు చిరునామా: బ్రహ్మతేజ పేపర్ ప్రొడక్ట్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యజమానురాలు శ్రీమతి పర్సూరి జానకి,** ఇం.నెం.11-9-256/1, ప్లాట్ నెం.109, వార్డ్ నెం.11, బ్లాక్ నెం.10, వీధి నెం.16, విజయపురి కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాద్. **యజమానురాలు/తనఖాదారు/ హామీదారు: శ్రీమతి పర్సూరి జానకి,** ఇం.నెం.11-9-130/3/సి, రోడ్ నెం.3(ఎ), లక్ష్మీనగర్, కొత్తపేట్, హైదరాబాద్-500035. **తనఖాదారు కమ్ హామీదారు: శ్రీ పర్సూరి శ్రీధర్,** ఇం.నెం.11-9-130/3/సి, రోడ్ నెం.3(ఎ), లక్ష్మీనగర్, కొత్తపేట్, హైదరాబాద్-500035. **సెక్యూర్డ్ స్థిరాస్తిని విక్రయించి రాబట్టుకోవల్సిన సెక్యూర్డ్ రుణం: 30-09-2024 నాటికి రూ. 7,96,39,968.79+ తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో**

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:

శ్రీ పర్సూరి శ్రీధర్‌కు చెందిన, ఎల్‌బి నగర్ మున్సిపాలిటీ రంగారెడ్డి పరిధిలో, సరూర్‌నగర్ గ్రామం మరియు రెవెన్యూ మండలం, విజయపురి కాలనీ, బ్లాక్ నెం.10, వార్డ్ నెం.11లో స్ట్రీట్ నెం.16, రోడ్ నెం.03 వద్ద గల, సర్వే నెం.9/1/1లో విస్తీర్ణం276.80 చ.గజాలు (ప్లాట్ నికర ఏరియా) ప్లాట్ నెం.109 (పార్ట్) కలిగిన భూమి యావత్తుపై PTIN No.1031114078, ఇం.నెం.11-9-256 (కొత్తది), 120/3/3 (పాతది) కలిగిన డూప్లెక్స్ రెసిడెన్షియల్ ఇల్లు యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** పొరుగువారి భూమి, **పడమర:** పొరుగువారి భూమి.
గూగుల్ కోఆర్డినేట్స్: 17.368752, 78.542826
సేల్‌డీడ్ నెం.3034/2000, తేదీ: 31.03.2000 @ SRO సరూర్‌నగర్ (సైట్ ఏరియా 200 చ.గజాలు)
సేల్‌డీడ్ నెం.2773/2003, తేదీ: 28.03.2003 @ SRO సరూర్‌నగర్ (సైట్ ఏరియా 105 చ.గజాలు)
సేల్‌డీడ్ నెం.3772/2013, తేదీ: 25.03.2013 @ SRO సరూర్‌నగర్ (భూమి ఏరియా 28.20 చ.గజాలు విక్రయం కొరకు)

రిజర్వు ధర: రూ. 2,34,20,000/- | **బయానా: రూ. 23,42,000/-** | **బిడ్ పెంపుదల: రూ.2,34,200/-**

తేదీ: 29-10-2024 | **వివరాల కోసం సంప్రదించండి: 9885599551**

2. **రుణగ్రహీత పేరు మరియు చిరునామా: సంహిత స్టీల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యజమాని వంగరి వెంకటేశ్వర్లు** 10-28-187/1, శ్రీ చక్రి విద్యా నికేతన్ దగ్గర, నాగార్జున నగర్ కాలనీ, కుషాయిగూడ, హైదరాబాద్ – 500062. **యజమాని: వంగరి వెంకటేశ్వర్లు,** 10-28-187/1, శ్రీ చక్రి విద్యా నికేతన్ దగ్గర, నాగార్జున నగర్ కాలనీ, కుషాయిగూడ, హైదరాబాద్ – 500062. **హామీదారు: శ్రీ జి.విజయ్ శ్రీనాథ్,** ఇం.నం. 1-9-112/1/A, సౌత్ కమలా నగర్, ECIL పోస్ట్, హైదరాబాద్-500062. హామీదారు-కమ్-తనఖాదారు: శ్రీమతి వంగరి నవనీత, 1-10-28/199/22/8 & 9, సుభోదయ కాలనీ కాప్రా సర్కిల్, హైదరాబాద్. **సెక్యూర్డ్ స్థిరాస్తిని విక్రయించి రాబట్టుకోవల్సిన సెక్యూర్డ్ రుణం: 30-09-2024 నాటికి రూ. 1,20,08,899.68+తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో.**

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:

శ్రీమతి వంగరి నవనీతకు చెందిన, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ECIL, కాప్రా సర్కిల్ GHMC శుభోదయ కాలనీ వద్దగల 400 చ.గజాల విస్తీర్ణం ప్లాట్ నం. 8 మరియు 9లో ఇం.నం. 1-10-28/199/22/8 & 9 వద్ద భవనం మరియు భూమి యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** పరమేశ్వర్ రెడ్డి ఇల్లు, **దక్షిణం:** లక్ష్మణ్ ఇల్లు, **తూర్పు:** విజయ ఇల్లు, **పడమర:** రోడ్డు.

రిజర్వు ధర: రూ. 1,56,00,000/- | **బయానా: రూ. 15,60,000/-** | **బిడ్ పెంపుదల: రూ.1,56,000/-**

తేదీ: 30-10-2024 | **వివరాల కోసం సంప్రదించండి: 9885599551**

ఇ-వేలం తేది మరియు సమయం: 13-12-2024, మ|| 12.00 గం. నుండి సా|| 5.00 గం. మధ్య

(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్-https://ebkray.in

బయానా దాఖలు కొరకు ఆఖరి తేదీ వేలం ప్రక్రియలో పాల్గొనే లోగా డిపాజిట్ చేయవలెను.

మొబైల్ నం. మరియు చెల్లుబాటగు ఇ–మెయిల్ ID ఉపయోగించి **https://ebkray.in**లో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడింగ్ రూల్స్ కొరకు **https://ebkray.in**యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యాన్యువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ **ID support.ebkray@psballiance.com.** ఇ-వేలం అమ్మకం ప్రోసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్డను దాఖలు చేసేముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు టెండరుదార్లు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in** ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: అధీకృత అధికారి, 249/3RT, 1వ అంతస్తు మెయిన్ రోడ్డు ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ – 500038, తెలంగాణ. మొబైల్ నం.9987321173.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8(6)/రూల్ 9(1)క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుటు గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

ప్రదేశం: హైదరాబాద్ | అధీకృత అధికారి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.